క్లుప్తంగా

లయన్స్ క్లబ్‌కు వైకుంఠరథం అందజేత


వైకుంఠరథాన్ని ప్రారంభిస్తున్న లయన్స్‌క్లబ్ జిల్లా గవర్నర్ నడిపెల్లి వెంకటేశ్వర్‌రావు

సుల్తానాబాద్: ప్రజల అవసరార్థం వైకుంఠ రథాన్ని కీర్తిశేషులు వెంగళ శంకరయ్య జ్ఞాపకార్థం జిల్లా గవర్నర్ నడిపెల్లి వెంకటేశ్వరరావు శుక్రవారం సుల్తానాబాద్‌లో ప్రారంభించారు. వెంగళ శంకరయ్య జ్ఞాపకార్థం అతని భార్య పద్మ కుటుంబ సభ్యులు కిషోర్–కవిత వైకుంఠ రథాన్ని సుల్తానాబాద్ లయన్స్ క్లబ్ సభ్యులకు అందజేశారు. పెరుమాండ్ల హర్ష చక్రవర్తి, క్లబ్ అధ్యక్షుడు మాటేటి సంజీవ్‌కుమార్, జిల్లా కోశాధికారి ఇరుకుల్ల ఆనంద్, జీఎల్‌టీ కోఆర్డినేటర్ మిట్టపెల్లి ప్రవీణ్‌కుమార్, జిల్లా కోఆర్డినేటర్లు వలస నీలయ్య, మాటేటి శ్రీనివాస్, జూలూరి అశోక్, గజభీంకర్ జగన్, జూపల్లి తిరుమల్‌రావు, ఎరబెల్లి సుధీర్‌రావు, పిట్టల వెంకటేశం, సాంబమూర్తి, సతీశ్, అనిల్‌కుమార్, ప్రశాంత్, నరేందర్‌రెడ్డి, సదానందం, ప్రసాద్, వేణుగోపాల్ పాల్గొన్నారు.

కూలీలతో నాణ్యమైన పనులు చేయించాలి

ఓదెల: ఉపాధికూలీలతో నాణ్యమైన పనులు చేయించాలని డీఆర్డీఏ ఏపీడీ సత్యనారాయణ ఆదేశించారు. ఓదెల మండలపరిషత్ కార్యాలయంలో శుక్రవారం కార్యదర్శులు, మేటీలతో సమావేశం నిర్వహించారు. పక్కా ప్రణాళికలతో పనులు చేయాలని, కూలీలకు సరిపడా డబ్బులు చెల్లించాలన్నారు. ఎంపీడీవో జి.తిరుపతి, ఎంపీవో షబ్బీర్ అలీ పాల్గొన్నారు.

బీజేపీ నేతృత్వంలో వన మహోత్సవం

కాల్వశ్రీరాంపూర్: పీఎం మోదీ 11ఏళ్ల పాలన పూర్తయిన సందర్భంగా మండల కేంద్రంలో శుక్రవారం బీజేపీ నేతృత్వంలో వన మహోత్సవం నిర్వహించారు. బీజేవైఎం రాష్ట్ర నాయకుడు గూడెపు జనార్దన్‌రెడ్డి స్థానిక ఆంజనేయ స్వామి ఆలయంలో మొక్కలు నాటారు. బీజేపీ నాయకులు చల్ల చంద్రమౌళి, ముల్కోజు వెంకటేశ్వర్లు, కాసగోని నిర్మల, రాగుల రాజ్‌కుమార్, జంగ రాజయ్య, రఫీ, నరేశ్, బాలకృష్ణ, రాజు, శివ, కుమార్, రాజన్న పాల్గొన్నారు.

విద్యుత్ సమస్య పరిష్కరించాలి

ఫెర్టిలైజర్‌సిటీ: రామగుండం కార్పొరేషన్ 14వ డివిజన్‌లో అప్రకటిత విద్యుత్ కోతలతో డివిజన్ వాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కాంగ్రెస్ 14వ డివిజన్ అధ్యక్షుడు బూర్ల శ్రీనివాస్ విద్యుత్ సమస్య పరిష్కరించాలని శుక్రవారం గోదావరిఖని ఏడీఈకి వినతిపత్రం అందించారు. రామగుండం ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్ చొరవతో సమస్య త్వరలోనే పరిష్కరిస్తామని ఏడీఈ హామీ ఇచ్చారని శ్రీనివాస్ తెలిపారు.

సీపీఐ మహాసభలను విజయవంతం చేయండి

యైటింక్లయిన్‌కాలనీ: సీపీఐ జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని సీపీఐ జిల్లా పూర్వ కార్యదర్శి గౌతం గోవర్ధన్ పిలుపునిచ్చారు. యైటింక్లయిన్‌కాలనీ కత్తుల కొమురయ్య భవన్‌లో శుక్రవారం నాయకులతో కలిసి మహాసభలకు సంబంధించిన కరపత్రాలను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. 17న సీపీఐ కమాన్‌పూర్ మండల సభను యైటింక్లయిన్‌కాలనీలో నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఆగస్టులో సీపీఐ రాష్ట్ర మహాసభలు జరుగుతున్న సందర్భంగా జూన్‌లో జిల్లా మహాసభలు నిర్వహిస్తున్న నేపథ్యంలో జిల్లాలోని అన్ని మండలాల్లో సభలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. సీపీఐ, ఏఐటీయూసీ ప్రజా సంఘాల నాయకులు రాజారత్నం, ప్రకాశ్, అన్నారావు, బుర్ర తిరుపతి, శాంసన్, సాంబశివరావు, నారాయణ, రాజు, రాయమల్లు పాల్గొన్నారు.

ఆయిల్‌పాం సాగుతో అధిక లాభాలు

ఎలిగేడు: రైతులు ఆయిల్‌పాం సాగుచేసి అత్యధిక లాభాలు పొందాలని హార్టికల్చర్ అధికారి ఎస్.మహేశ్, శాస్త్రవేత్త భాస్కర్‌రావు అన్నారు. మండలంలోని ధూళికట్టలో మెట్‌పెల్లి అశోక్ రావు వ్యవసాయ క్షేత్రంలో నాలుగు ఎకరాల్లో ఆయిల్‌పాం మొక్కలు నాటారు. ఫీల్డ్ ఆఫీసర్లు హరీశ్, అభిలాష్, రైతులు ఉన్నారు.

దుద్దిళ్ల కుటుంబంపై విమర్శలు మానుకోవాలి

కమాన్‌పూర్: రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు కుటుంబంపై మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు చేస్తున్న విమర్శలు మానుకోవాలని కాంగ్రెస్ నాయకులు అన్నారు. మండల కేంద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. దుద్దిళ్ల కుటుంబంపై విమర్శలు చేస్తే సహించేది లేదన్నారు. నాయకులు పిల్లి చంద్రశేఖర్, మల్యాల తిరుపతి, గడుప కృష్ణమూర్తి, రఫీక్, దాసరి గట్టయ్య, బోనాల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

నిర్లక్ష్యానికి నిదర్శనం

- లీకవుతున్న తాగునీటి పైపులైన్
- నీరు వృథా పోతోందని వాపోతున్న అక్బర్‌నగర్ కాలనీవాసులు


కాలువ వద్ద పైపులైన్ లీకేజీతో వృథాగా పోతున్న తాగునీరు


కాలనీ ఓ వైపు.. తాగునీటి కుళాయి బిగింపు మరో వైపు

రామగుండం: ఎన్టీపీసీ ప్రభావిత గ్రామమైన అక్బర్‌నగర్ కాలనీవాసులకు కనీస సౌకర్యాల కల్పనపై కాలనీవాసులు పెద్ద ఎత్తున పలుమార్లు ఆందోళనలు చేశారు. కాగా ఎట్టకేలకు పదిరోజుల క్రితం ఎన్టీపీసీ యాజమాన్యం అక్బర్‌నగర్ కాలనీకి తాగునీటి సరఫరా నిమిత్తం నూతనంగా పైపులైన్ వేసింది. ఓ ప్రాంతంలో పైపులైన్ భూమిపై నుంచి, మరికొన్ని చోట్ల భూమిలో నుంచి, ఇష్టానుసారంగా ఎలాంటి సాంకేతిక నైపుణ్యాలు పాటించకుండా ఏదో మొక్కుబడిగా చేశారు. ఐరన్ పైపులైన్ వేయడంతో జాయింట్ల వద్ద బిగింపులో నాణ్యత ప్రమాణాలు పాటించకపోవడంతో నీరు లీకేజీ అవుతోంది. మరికొన్ని జాయింట్ల వద్ద ఏకంగా వెల్డింగ్‌తో శాశ్వతంగా అతికించారు. స్థానిక లిటిల్ సిటిజన్ స్కూల్ పక్కనున్న కాలువ వద్ద తాగునీటి పైపులైన్ లీకవుతుండడంతో నీరు వృథాగా పోతోంది. పదిరోజులు గడవకుండానే పలుచోట్ల లీకేజీల పర్వం దర్శనమిస్తుండడంతో అధికారుల వైఖరిపై కాలనీవాసులు అసహనం వ్యక్తం చేస్తున్నారు.

పనుల్లో నాణ్యత పాటించలేదు



కేవలం కనీస అవసరాలపై మేము చేసే డిమాండ్లను మొక్కుబడిగా తీర్చే ఆలోచనే తప్పా.. నాణ్యమైన పనులు చేయాలనే ఆలోచన లేదని పైపులైన్ చూస్తే స్పష్టమవుతోంది. అక్బర్‌నగర్ కాలనీపై ఎన్టీపీసీ యాజమాన్యం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోంది. పైపులైన్ పనులను ఎన్టీపీసీ ఉన్నతాధికారులు స్వయంగా వచ్చి పరిశీలిస్తే పనితనం ఎలా ఉందో అర్థమవుతుంది.

– ఖలీల్, గ్రామ మాజీ వార్డు సభ్యుడు

అధికారులు స్పందించాలి



రాజీవ్ రహదారి ఎక్స్‌రోడ్ నుంచి కుందనపల్లి, అక్బర్‌నగర్ మీదుగా యాష్‌పాండ్ వరకు ఉన్న రహదారి ఇప్పటికే పూర్తిగా ధ్వంసమైంది. ప్రస్తుతం నూతన పైపులైన్ పనులతో ఇష్టారాజ్యంగా తవ్వకాలతో మరీ అధ్వానంగా మారింది. వర్షాకాలంలో తవ్వకాల మూలంగా ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయి. దీనిపై ఎన్టీపీసీ అధికారులు స్పందించాలి.

– పాషా, అక్బర్‌నగర్

రారండోయ్‌-సర్కారు బడి పిలుస్తోంది


కాల్వశ్రీరాంపూర్‌లో అవగాహన ర్యాలీ


జ్యోతినగర్: అంగన్‌వాడీ కార్యకర్తల బడిబాట

కాల్వశ్రీరాంపూర్: రారండోయ్ సర్కారు బడి పిలుస్తోంది అంటూ ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు బడిబాట కార్యక్రమం నిర్వహిస్తున్నారు. మండల కేంద్రంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం బడిబాటలో భాగంగా చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసం చేయించారు. ఎంఈవో మహేశ్‌కుమార్ యూనిఫాం, పుస్తకాలు పంపిణీ చేశారు. డీఆర్‌డీఏ ప్రాజెక్టు డైరెక్టర్ కాళిందిని పాఠశాలను సందర్శించారు.

ముత్తారం: మండలంలోని ఓడేడు, ముత్తారం జెడ్పీ పాఠశాలలతో పాటు జిల్లాలపల్లి ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం విద్యార్థులకు యూనిఫాం, పాఠ్య పుస్తకాలను వేరువేరుగా జరిగిన కార్యక్రమాల్లో ఎంపీడీవో సురేశ్, ఎంఈవో హరిప్రసాద్ పంపిణీ చేశారు. జిల్లాలపల్లి ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు కుల్ల రాజేందర్ ఉపాధ్యాయుడు వెంకటేశ్, అంగన్వాడీ టీచర్ సుజాత విద్యార్థులకు అక్షరాభ్యాసం చేయించారు.

కమాన్‌పూర్: మండలంలోని గుండారం, ముల్కలపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం చిన్నారులకు అక్షరాభ్యాసం నిర్వహించారు.

కాల్వశ్రీరాంపూర్: మండల కేంద్రంతోపాటు వివిధ గ్రామాల్లో అమ్మ మాట–అంగన్వాడీ బాటలో భాగంగా అవగాహన ర్యాలీ నిర్వహించారు.

ధర్మారం: మండలంలోని పత్తిపాక ప్రాథమిక పాఠశాలలో ఇన్‌చార్జి తహసీల్దార్ ఉదయ్‌కుమార్ శుక్రవారం విద్యార్థులకు అక్షరాభ్యాసం చేయించారు.

గోదావరిఖనిటౌన్: అమ్మ మాట అంగన్వాడీ బాట కార్యక్రమంలో భాగంగా అడ్డగుంటపల్లి, సాధననగర్, మారుతీనగర్ పరిధిలోని అంగన్వాడీ కేంద్రాల్లో పూర్వ ప్రాథమిక విద్యకోసం మూడేళ్ల నుంచి ఆరేళ్లలోపు పిల్లలను అంగన్వాడీ కేంద్రాల్లో చేర్పించాలని కోరుతూ కాలనీల్లో ర్యాలీ నిర్వహించారు.

జ్యోతినగర్: ఎన్టీపీసీ రామగుండం ప్రాంతంలో అంగన్‌వాడీ కేంద్రాల ఆధ్వర్యంలో అమ్మ మాట, బడి బాట కార్యక్రమం చేపట్టారు.

సంక్షిప్త వార్తలు

• యువకుడి బలవన్మరణంపై కేసు నమోదు

యైటింక్లయిన్‌కాలనీ: యైటింక్లయిన్‌కాలనీకి చెందిన గోషిక రోహిత్(29) బలవన్మరణంపై శుక్రవారం కేసు నమోదు చేసినట్లు గోదావరిఖని టూటౌన్ సీఐ ఎన్.ప్రసాద్ రావు తెలిపారు. రోహిత్ జాగృతిలో సామాజిక కార్యకర్తగా పనిచేసుకుంటూ స్నేహితులతో వ్యాపారం చేస్తున్నాడు. గురువారం మిత్రులతో కలిసి వెళ్లి ఇంటికి వచ్చిన రోహిత్ తనకు రూ.3లక్షలు కావాలని తల్లి శోభారాణిని అడిగాడు. అంత డబ్బు ఇంత తక్కువ సమయంలో ఎలా కుదురుతుందనడంతో ఇంట్లోకి వెళ్లి గడియ వేసుకొని బలవన్మరణానికి పాల్పడినట్లు సీఐ పేర్కొన్నారు. కాగా తన కుమారుడిని కొంత మంది డబ్బుల కోసం బెదిరించడంతోనే ఆత్మహత్య చేసుకున్నాడని అనుమానిస్తూ తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

• చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

ఎలిగేడు: మండలంలోని ధూళికట్టకు చెందిన ఆవుల కుమార్(45)అనే వ్యక్తి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు జూలపల్లి ఎస్సై సనత్‌కుమార్ తెలిపారు. ఎస్సై వివరాల ప్రకారం మృతుడు కుమార్ కొంత కాలంగా ఏ పని చేయకుండా మద్యానికి బానిసయ్యాడు. ఈనెల 12న ఉదయం 10గంటలకు పొలం వద్దకు వెళ్లి తిరిగి మధ్యాహ్నం 3.30గంటలకు ఇంటికి వచ్చి పడుకున్నాడు. వాంతులు వస్తున్నాయని బయటకు వచ్చి వాంతి చేసుకున్నాడు. పురుగుల మందు వాసన రావడంతో వెంటనే సుల్తానాబాద్ ప్రభుత్వాసుపత్రికి తీసుకెళ్లారు. అక్కడ చికిత్స అందించగా మెరుగైన వైద్యం కోసం కరీంనగర్ ప్రభుత్వాసుపత్రికి తీసుకెళ్లారు. చికిత్స పొందుతూ అదే రాత్రి 11.15గంటల సమయంలో కుమార్ మృతి చెందినట్లు వైద్యులు ధృవీకరించినట్లు తెలిపారు. మృతుడికి ఇద్దరు కుమారులు, భార్య ఉన్నారు. మృతుడి భార్య శుక్రవారం ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు జూలపల్లి ఎస్సై సనత్‌కుమార్ పేర్కొన్నారు.

• గీత కార్మికులకు రక్షణ కవచాల పంపిణీ

పాలకుర్తి: మండల పరిధిలోని ఈసాలతక్కళ్లపల్లి, రామారావుపల్లి, కొత్తపల్లి గ్రామాలకు చెందిన గీత కార్మికులకు ఎక్సైజ్‌శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం కాటమయ్య రక్షణ కవచాలు అందజేశారు. ఎక్సైజ్ ఎస్సై శ్రీనివాస్, సిబ్బంది ఖదీర్, ప్రసాద్, శ్రావణ్, నరేశ్, రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

• పాఠశాల సందర్శన

గోదావరిఖనిటౌన్: నగరంలోని సంజయ్‌గాంధీనగర్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీచైతన్య గ్లోబల్ హెడ్జ్ పాఠశాలను రామగుండం ఎంఈవో గడ్డం చంద్రయ్య శుక్రవారం సందర్శించారు. పాఠశాల అనుమతులకు సంబంధించిన వివరాలు యాజమాన్యాన్ని అడిగి తెలుసుకున్నారు. అనుమతికి సంబంధించిన అనుమతి పత్రాలను ఉన్నతాధికారులకు పంపించినట్లు ఆయన తెలిపారు.

• నూతన భవనాలు నిర్మించాలి

పెద్దపల్లిరూరల్: శిథిలావస్థలో ఉన్న స్కూళ్లు, హాస్టళ్ల బిల్డింగులు కూల్చివేసి నూతన భవనాలు నిర్మించాలని, నూతన మెనూ పటిష్టంగా అమలు చేయాలని పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో నాయకులు ఈఈ వినోద్‌కుమార్‌కు వినతిపత్రం అందించారు. పీడీఎస్‌యూ నాయకులు జార్జిరెడ్డి, నరేశ్ రత్న మాట్లాడారు. హాస్టళ్లలో మౌళిక సదుపాయాలు కల్పించాలని, విద్యార్థులకు వైద్య పరీక్షలు అందించేందుకు ఏఎన్ఎంతో పాటు డాక్టర్ విజిటింగ్ సదుపాయాలు కల్పించాలని కోరారు. అనిల్, చారి, మహేశ్, రాకేశ్ పాల్గొన్నారు.

• జాతీయ సమ్మె విజయవంతం చేయాలి

జ్యోతినగర్: దేశవ్యాప్త జాతీయ సమ్మెను విజయవంతం చేయాలని టీయూసీఐ జిల్లా ఉపాధ్యక్షుడు పుల్లూరు నాగభూషణం కోరారు. ఎన్టీపీసీ రామగుండం ఆటోనగర్‌లోని కార్యాలయంలో శుక్రవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. జులై 9న జరగనున్న దేశవ్యాప్త జాతీయ సమ్మెను, ఈ నెల 21, 22వ తేదీల్లో నిజామాబాద్‌లో జరగనున్న రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం పోస్టర్ ఆవిష్కరించారు. టీయూసీఐ జిల్లా గౌరవ అధ్యక్షులు గుజ్జుల సత్యనారాయణరెడ్డి, తోకల రమేశ్, ప్రధాన కార్యదర్శి ఈసంపల్లి రాజేందర్, జిల్లా ఉపాధ్యక్షులు వైకుంఠం, శంకర్, చంద్రయ్య, రాయమల్లు, నరసయ్య, రాజయ్య పాల్గొన్నారు.

• శ్రామికవర్గ ఐక్యతతోనే కుల నిర్మూలన

పెద్దపల్లిరూరల్: మార్క్స్, పూలే, అంబేడ్కర్ స్ఫూర్తితో శ్రామికవర్గ ఐక్యత సాధించాలని కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.స్కైలాబ్ బాబు అన్నారు. జిల్లా కేంద్రం శాంతినగర్‌లో కేవీపీఎస్ పెద్దపల్లి, ఆసిఫాబాద్, మంచిర్యాల జిల్లాల నాయకులకు శుక్రవారం రెండురోజుల సామాజిక శిక్షణ తరగతులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రాష్ట్ర సహాయ కార్యదర్శి తిప్పారపు సురేశ్, జిల్లా కార్యదర్శి కల్లెపెల్లి అశోక్, శ్రావణ్, మోహన్ పాల్గొన్నారు.

• సోలార్ వీధిదీపాలు ఏర్పాటు

ఫెర్టిలైజర్‌సిటీ: రామగుండం కార్పొరేషన్ 14వ డివిజన్ వీర్లపల్లిలో సింగరేణి సీఎస్ఆర్ నిధులతో సోలార్ వీధిదీపాలు ఏర్పాటు చేశారు. వీధి దీపాలను కాంగ్రెస్ 14వ డివిజన్ అధ్యక్షుడు కొక్కిరాల శ్రీనివాస్ శుక్రవారం ప్రారంభించారు. సంపత్‌యాదవ్, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

• అంగన్‌వాడీలో గర్భిణులకు సీమంతం

పెద్దపల్లిరూరల్: పెద్దపల్లి మండలంలోని అప్పన్నపేట అంగన్‌వాడీ కేంద్రంలో శుక్రవారం గర్భిణులకు సీమంతం చేశారు. అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు స్వాతి, ప్రేమలత పాల్గొని చిన్నారులకు అక్షరాభ్యాసం చేశారు. అంగన్‌వాడీ టీచర్లు విమల, రమ, వనజ పాల్గొన్నారు.

సింగరేణి సీఎండీని కలిసిన జనక్‌ప్రసాద్


సీఎండీని సన్మానిస్తున్న జనక్‌ప్రసాద్

గోదావరిఖని: సింగరేణి సంస్థ సీఎండీ బలరాంను ఐఎన్‌టీయూసీ సెక్రటరీ జనరల్ జనక్‌ప్రసాద్ శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిశారు. స్థానిక ఇల్లెందు క్లబ్‌కు వచ్చిన సీఎండీని కలిసి సన్మానించారు. ఈసందర్భంగా పలు సమస్యలను సీఅండ్ఎండీకి విన్నవించారు. నాయకులు ధర్మపురి, సదానందం తదితరులు ఉన్నారు.

ఏడాదిలో రూ.13వేల కోట్ల బకాయిలు


మాట్లాడుతున్న మిర్యాల రాజిరెడ్డి

గోదావరిఖని: కాంగ్రెస్ గెలిచిన 12నెలల కాలంలో సింగరేణి సంస్థకు రావాల్సిన రూ.13వేల కోట్ల బకాయిలు పేరుకుపోయాయని, దీన్ని జాతీయ సంఘాలు ఎందుకు ప్రశ్నించడం లేదని టీబీజీకేఎస్ అధ్యక్షుడు మిర్యాల రాజిరెడ్డి విమర్శించారు. వకీల్‌పల్లిగనిలో శుక్రవారం ఏర్పాటు చేసిన గేట్ మీటింగ్‌లో ఆయన మాట్లాడారు. నాయకులు ఐలి శ్రీనివాస్, చెరుకు ప్రభాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

ఏరియా హాస్పిటల్ ఆకస్మిక తనిఖీ

గోదావరిఖని: సింగరేణి సంస్థ రామగుండం డివిజన్–1 పరిధిలోని ఏరియా ఆసుపత్రిని జీఎం లలిత్‌కుమార్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. డీవైసీఎంవో డాక్టర్ అంబిక, పర్సనల్ మేనేజర్ రవీందర్‌రెడ్డి, సెక్యూరిటీ ఆఫీసర్ వీరారెడ్డి, ఏరియా హాస్పిటల్ సిబ్బంది ఉన్నారు.


సీఎంపీఎఫ్ జాయింట్ వర్క్‌షాప్

గోదావరిఖని: సీఎంపీఎఫ్ జాయింట్ వర్క్‌షాప్ శుక్రవారం ఆర్జీ–1 జీఎం కార్యాలయంలోని మీటింగ్ హాల్‌లో జరిగింది. ఆర్జీ–1, 2, 3 ఏరియాలకు చెందిన సింగరేణి అధికారులు పాల్గొన్నారు. సీఎంపీఎఫ్ కమిషనర్ హరిపచౌరి మాట్లాడుతూ ఉద్యోగుల ప్రావిడెంట్ ఫండ్, పెన్షన్‌కు సంబంధించిన సమస్యల పరిష్కార మార్గం, పెన్షన్ చెల్లింపు గురించి వివరించారు. అధికారులు గోపాల్‌సింగ్, పర్సనల్ మేనేజర్ రవీందర్‌రెడ్డి పాల్గొన్నారు.

ఆర్జీ–2 పర్సనల్ డీజీఎం బదిలీ

గోదావరిఖని: సింగరేణి యాజమాన్యం ఆర్జీ–2 పర్సనల్ డీజీఎం అనిల్‌కుమార్‌ను ఆకస్మికంగా బదిలీ చేసింది. ఈమేరకు శుక్రవారం ఆదేశాలు జారీ చేసింది. ఆర్జీ–2 పర్సనల్ డీజీఎంగా పుప్పాల అరవిందరావును బదిలీ చేయగా, ఇక్కడ పనిచేసిన అనిల్‌కుమార్‌ను శ్రీరాంపూర్‌కు బదిలీ చేశారు. శ్రీరాంపూర్ ఏరియాలో పనిచేస్తున్న అరవిందరావును ఆర్జీ–2కు బదిలీచేస్తూ ఉత్తర్వులిచ్చారు.

చట్టాలపై అవగాహన పెంచుకోవాలి


మాట్లాడుతున్న స్వప్నరాణి

ఓదెల: రైతులు చట్టాలపై అవగాహన పెంచుకోవాలని న్యాయసేవాధికార సంస్థ జిల్లా కార్యదర్శి స్వప్నరాణి అన్నారు. ఓదెల రైతువేదికలో శుక్రవారం రైతులకు న్యాయ విజ్ఞాన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు ఎరువులు, విత్తనాలు, మందులు కొనుగోలు చేసినప్పుడు వెంటనే రశీదు తీసుకోవాలన్నారు. మహిళలకు ఎలాంటి సమస్యలు ఎదురైనా తమదృష్టికి తీసుకురావాలని సూచించారు. న్యాయవాదులు బర్ల రమేశ్‌బాబు, ఆర్ ఝాన్సీ, శరత్ కుమార్, డిప్యూటీ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ భానుకృష్ణ, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ సంకీర్తన, ఏడీఏ శ్రీనాథ్, ఏవో భాస్కర్, ఏఈవో సంధ్య పాల్గొన్నారు.

సింగరేణి వార్తలు

ఫలితాల సాధనలో ప్రణాళికబద్ధంగా వ్యవహరించాలి


టీచర్లతో సమావేశమైన జీఎం శ్రీనివాస్

గోదావరిఖని: అత్యుత్తమ ఫలితాల సాధనలో ఉపాధ్యాయులు ప్రణాళిక బద్ధంగా వ్యవహరించాలని, కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా సింగరేణి పాఠశాలల్లో విద్య అంచాలని సింగరేణి ఎడ్యుకేషనల్ జీఎం గుండా శ్రీనివాస్ సూచించారు. ఆర్జీ–1 ఏరియా సెక్టార్–2 పాఠశాల ఉపాధ్యాయులతో శుక్రవారం ఆయన సమావేశమయ్యారు. ఈ విద్యా సంవత్సరంలో పదో తరగతిలో అత్యధిక మార్కులు సాధించడంతో పాటు వందశాతం ఫలితాలు సాధించాలని ఆదేశించారు. దీనికోసం అవసరమైన ప్రణాళికలు ముందే సిద్ధం చేసుకోవాలన్నారు. సింగరేణి స్కూళ్ల విషయంలో సీఅండ్ఎండీ బలరాం తీసుకున్న నిర్ణయం చరిత్రలో నిలిచిపోతుందన్నారు. పాఠశాల కరస్పాండెంట్ ఎం.రవీందర్‌రెడ్డి, హెచ్ఎం సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

కాంట్రాక్ట్ కార్మికులకు చట్టబద్ధత హక్కులు కల్పించండి


మాట్లాడుతున్న బి.అశోక్

యైటింక్లయిన్‌కాలనీ: సింగరేణి సంస్థలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు చట్టబద్ధత హక్కులతో పాటు అన్ని సౌకర్యాలు కల్పించాలని సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఐఎఫ్‌టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి.అశోక్ కోరారు. ఆర్జీ–2 ఏరియా యైటింక్లయిన్‌కాలనీ జోన్–3 కాంట్రాక్ట్ కార్మికులతో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. కోల్ ఇండియా తరహాలో హైపవర్ కమిటీ వేతనాలు సింగరేణిలో అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాము, రాజేశ్వరి, లింగయ్య, మధునమ్మ, నాగరాజు, స్వామి, ప్రకాశ్, నరేశ్, రాయమల్లు, రజిత, లక్ష్మి పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో అన్ని వర్గాలకు సముచిత స్థానం

మంథని: కాంగ్రెస్‌లో అన్ని వర్గాలకు సముచిత స్థానం ఉంటుందని, పదేళ్ల పాలన చేసిన బీఆర్ఎస్‌లోనే ఆ పార్టీ శ్రేణులకు సరైన గుర్తింపు ఇవ్వలేదని మంథని కాంగ్రెస్ నాయకులు అన్నారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ నాయకులు శుక్రవారం విలేకరులతో మాట్లాడారు. మంత్రి శ్రీధర్‌బాబు మంథని నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తుంటే ఓర్వలేక ఆరోపణలు చేస్తున్నారన్నారు. మండల అధ్యక్షుడు అయిలి ప్రసాద్, టీపీసీసీ ఈసీ సభ్యుడు శశిభూషణ్ కాచె, మాజీ సర్పంచ్ వొడ్నాల శ్రీనివాస్, పీఏసీఎస్ చైర్మన్ కొత్త శ్రీనివాస్, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ బూడిద శంకర్, మాజీ యూత్ అధ్యక్షుడు ఎరుకల ప్రవీణ్, మాజీ ఎంపీటీసీ మారగోని శంకర్‌గౌడ్, శ్రీపతి బానయ్య, అజీమ్‌ఖాన్, నర్సింగరావు, పోలు శివ, సాదుల శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.

నేడు జాతీయ లోక్ అదాలత్

గోదావరిఖనిటౌన్: రాజీమార్గమే రాజ మార్గంగా శనివారం నిర్వహించే జాతీయ లోక్ అదాలత్‌ను కక్షిదారులు పాల్గొని విజయవంతం చేయాలని మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, గోదావరిఖని అదనపు జిల్లా న్యాయమూర్తి డాక్టర్ టి.శ్రీనివాసరావు తెలిపారు.

పరిసరాల పరిశుభ్రతతో ఆరోగ్యం

పెద్దపల్లిరూరల్: పరిసరాల పరిశుభ్రతతోనే అనారోగ్యాలు దూరం అవుతాయని రాఘవపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ మమత అన్నారు. వర్షాకాలం సందర్భంగా ఇంటింటికీ వెళ్లి ఆరోగ్య రక్షణకు చేపట్టాల్సిన కార్యక్రమాల గురించి శుక్రవారం వివరించారు.

కేటీఆర్ సేన జిల్లా ప్రధాన కార్యదర్శిగా సురేశ్



ఓదెల: మండలంలోని జీలకుంటకు చెందిన చర్లపల్లి సురేశ్‌గౌడ్‌ను కేటీఆర్ సేన జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైనట్లు జిల్లా అధ్యక్షుడు మ్యాడగోని శ్రీకాంత్‌గౌడ్ శుక్రవారం ప్రకటించారు. ఎన్నికైన సురేశ్ మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన రాష్ట్ర అధ్యక్షుడు మింగని మనోహర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

దుద్దిళ్ల కుటుంబంపై ఆరోపణలు మానుకోవాలి

రామగిరి: దుద్దిళ్ల కుటుంబంపై బీఆర్ఎస్ నాయకులు పుట్ట మధు ఆరోపణలు చేయడం మానుకోవాలని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తోట్ల తిరుపతియాదవ్ అన్నారు. మండలంలోని సెంటినరికాలనీ శ్రీపాదభవన్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎల్లప్పుడూ ప్రజల కోసం పరితపించే శ్రీనుబాబును విమర్శించే ముందు ఆత్మవిమర్శ చేసుకోవాలన్నారు. పట్టణ అధ్యక్షుడు కాటం సత్యం ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో నాయకులు వనం రాంచందర్‌రావు, చిందం మహేశ్, ఎల్లె రామ్మూర్తి, బండారి సదానందం, తీగల సమ్మయ్య, పుల్లెల కొమురయ్య, సందెల కుమార్, వేము కనకయ్య, ఆసం రాజు, అజయ్, బన్నీ పాల్గొన్నారు.

మంత్రుల కార్యక్రమం వద్ద ‘గుజ్జుల’ ఫ్లెక్సీ తొలగింపు

ఎలిగేడు: మండలంలో శుక్రవారం మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, మండల కేంద్రంలో పోలీస్‌స్టేషన్‌ను ప్రారంభించారు. కార్యక్రమం వద్ద మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామకృష్ణారెడ్డి ఫొటోతో కూడిన ఫ్లెక్సీని కాంగ్రెస్ నాయకులు తొలగించారని బీజేపీ నాయకులు ఆందోళనకు దిగారు. కాగా వారిని పోలీసులు అరెస్టు చేశారు. అనంతరం బీజేపీ నాయకులు మాట్లాడుతూ ఎలిగేడు మండలం ఏర్పాటుకు ఎనలేని కృషిచేసిన పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామకృష్ణారెడ్డి ఫొటోతో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీని తొలగించడం అమానుషమన్నారు. గర్రెపెల్లి నారాయణ స్వామి, ఎర్ర మల్లేశం, రంజిత్ రెడ్డి, గంగయ్య, పర్శరాములుగౌడ్, దామోదర్ రావు, మనోహర్ ఉన్నారు.

డివిజన్‌లో ఫ్రైడే డ్రైడే సేవలు


పారిశుధ్య చర్యలపై డివిజన్‌లో విస్తృత ప్రచారం

రామగుండం: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వందరోజుల పారిశుధ్య ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా కార్పొరేషన్ ఒకటో డివిజన్ అబాది రామగుండంలో శుక్రవారం పారిశుధ్య కార్మికులు డ్రైడే సేవలు నిర్వహించారు. అనంతరం పారిశుధ్యంపై డివిజన్ ప్రజలకు అవగాహన కల్పించారు. శానిటరీ సూపర్‌వైజర్ సోమేష్‌కుమార్, డివిజన్ పరిశీలకులు సతీశ్, ఆర్పీలు రమాదేవి, పారిశుధ్య కార్మికులు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

ప్రజలు సహకరించాలి

ఫెర్టిలైజర్‌సిటీ: రామగుండం కార్పొరేషన్ 14వ డివిజన్ లక్ష్మీపురంలో వర్షాకాలంలో నగరపాలక సంస్థ చేపట్టే పనులకు ప్రజలు సహకరించాలని డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకటస్వామి కోరారు. శుక్రవారం ఫ్రైడే డ్రై డే నిర్వహించారు. శానిటరీ ఇన్‌స్పెక్టర్ రంగు నాగభూషణం, కుమారస్వామి కిరణ్, ఎన్విరాన్‌మెంటల్ ఇంజినీర్ మధుకర్, ఎంబీఎస్ ఆపరేటర్ శ్రీకాంత్, మెప్మా సీఓ ప్రియదర్శిని, ఆర్పీలు పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో పశువులు మృతి


మృతిచెందిన ఆవు, గేదె

రామగుండం: అంతర్గాం మండల పరిధిలోని పెద్దంపేటకు చెందిన రైతు పెండ్యాల రాజుకు చెందిన పశువులు శుక్రవారం విద్యుదాఘాతంతో మృతి చెందాయి. రాయదండి రెవెన్యూ శివారు సర్వే నెం.318లోని రంగినేని మధుసూదన్ రావుకు సంబంధించిన పొలం గట్ల వద్ద విద్యుత్ తీగలు తెగి కిందపడి పోయాయి. మేతకు వెళ్లిన ఆవు, గేదె ప్రమాదవశాత్తు విద్యుత్ తీగపై అడుగువేయడంతో అక్కడిక్కడే మృతి చెందాయి. సుమారు రూ.1.50 లక్షలు నష్టపోయానని బాధితుడు ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు. సంబంధిత ట్రాన్స్‌కో అధికారులు స్పందించి పరిహారం చెల్లించి ఆదుకోవాలని బాధితుడు రాజు కోరుతున్నాడు.

ఆఖరిరోజు భారీగా దరఖాస్తులు

జూలపల్లి: మండలంలో నిర్వహిస్తున్న భూభారతి రెవెన్యూ సదస్సులు శుక్రవారంతో ముగిశాయి. చివరగా పెద్దాపూర్‌లో ఆర్ఐ భవానీ ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించిన సదస్సుకు చివరిరోజు కావడంతో రైతుల నుంచి 330 దరఖాస్తులు వచ్చాయి.